VOICE OF PRAJALU
వాయిస్
ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు



# చెడుపై ఎప్పటికైనా విజయం మంచికే విజయ దశమి పర్వదినమే నిదర్శనం

**చెడు చేసే వాళ్లు ప్రవర్తన మార్చుకుని పరులకు సేవ చేస్తేనే అమ్మవారి కరుణాకటాక్షాలుంటాయి**

**గతం కంటే ఎక్కువగా ఈసారి దేవీ నవరాత్రి ఉత్సవాలు జరిగాయి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



కరీంనగర్,అక్టోబర్ 19(వాయిస్ టుడే):చెడు చేసే వారికి ఎన్నటికీ విజయం వరించదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నటికైనా చెడుపై విజయం సాధించేది 'మంచి'మాత్రమేనని పునరుద్ఘాటించారు.పొరపాటున చెడు చేసే వారు ఇకనైనా ప్రవర్తనను మార్చుకుని ఇతరులకు సేవ చేయాలని,అలాంటి వారిపట్ల మాత్రమే అమ్మవారి కరుణా కటాక్షం ఉంటుందని చెప్పారు. మహిషాశుర మర్ధిని చరిత్ర కూడా అదే చెబుతుందని తెలిపారు.దేవీ నవరాత్రి ఉత్సవాల చివరి రోజున కరీంనగర్ మహాశక్తి ఆలయంలో అమ్మవారు మహిషాశుర వర్ధిని అవతారంలో భక్తులకు దర్శనిమిచ్చారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ అమ్మవారిని దర్శించకున్నారు.ఆలయంలో 'చండీ యాగం' పేరిట నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు.అనంతరం భవానీ దీక్షను విరమించారు. మహాశక్తి ఆలయంలో నిర్వహించిన రావణ దహనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూహిందు బంధువులందరికీ విజయ దశమి శుభాకాంక్షలు.దేశవ్యాప్తంగా, తెలంగాణ,తెలుగు రాష్ట్రాల్లో గల్లీగల్లీలో దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్నాం.చిన్న పిల్లలు సైతం అమ్మవారికి పూజలు చేశారు. కరీంనగర్ మహాశక్తి ఆలయంలో దేవీ నవరాత్ర ఉత్సవాలు ఘనంగా జరిగాయి.వేలాది మంది భక్తులు దీక్షలు ఇక్కడే చేపట్టారు. అమ్మవారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయనే నమ్మకం భక్తుల్లో ఏర్పడింది.దేశంలోనే కాదు, విదేశాల్లోని తెలుగు కుటుంబాలు సైతం పెద్ద ఎత్తున దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయ దశమి పర్వదినంగా జరుపుకుంటున్నాం. పొరపాటున చెడు చేస్తే ప్రవర్తన మార్చుకుని ఇతరులకు సేవ చేస్తే అమ్మవారి కరుణా కటాక్షం ఉంటుంది.చెడు ఎప్పుడు విజయం సాధించదు.అధర్మానికి చోటు లేదు.మహిషాశుర మర్ధిని చరిత్ర కూడా అదే చెబుతుంది అన్నారు.

## నగరంలో అశాస్త్రీయ స్పీడ్ బ్రేకర్ల తొలగింపునకు చర్యలు తీసుకోవాలి

**అన్నెమల్ల సురేష్ డిమాండ్**



కరీంనగర్,అక్టోబర్ 19(వాయిస్ టుడే): నగరంలోని రోడ్లపై ఉన్న అశాస్త్రీయ స్పీడ్ బ్రేకర్ల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్త,కార్పొరేటర్ అభ్యర్థి అన్నెమల్ల సురేష్ తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మెడ నొప్పి,నడుము నొప్పి వంటి సమస్యలతో పాటు ప్రయాణంలో అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యపై గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ,కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఉన్న ప్రాంతాల వివరాలు ఇవ్వాలని కోరుతూ సమాధానం ఇచ్చారని తెలిపారు.నగరవ్యాప్తంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను గుర్తించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు స్వయంగా సమగ్ర సర్వే నిర్వహించి,నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్లు,భవనాల శాఖ జారీ చేసిన సర్క్యులర్ మెమో నం.71 ప్రకారం రోడ్లపై స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని,ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని సూచించారని గుర్తుచేశారు.ఈ అంశంపై తాజాగా జిల్లా కలెక్టర్‌కు మరోసారి వినతిపత్రం సమర్పించి, నగరవ్యాప్తంగా సర్వే నిర్వహించి అనధికార,అశాస్త్రీయ స్పీడ్ బ్రేకర్లపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నెమల్ల సురేష్. రొండి అరుణ్, సాయి,ప్రవీణ్ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతాం: మంత్రి పొంగులేటి

కూసుమంచి: కులాలు పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ పథకం నిర్వహణకు ఇప్పటికే రూ.40 వేల కోట్లు వెచ్చిస్తున్నామని.. అవసరమైతే మరో రూ.50 వేల కోట్లు అయినా ఖర్చు చేస్తామన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి రెండో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. ఈ నెలాఖరులోగా 2 లక్షల ఇళ్లకు తుది విడత బిల్లులు ఇవ్వనున్నట్లు చెప్పారు.



## దుర్గామాత ఆలయాల్లో ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి మహాశక్తి ఆలయంలో చండీ హోమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కరీంనగర్,అక్టోబర్ 19(వాయిస్ టుడే): దుర్గామాత,శక్తి ఆలయాల్లో అమ్మవారిని ఎమ్మెల్యే,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు. మహాశక్తి ఆలయంలో నిర్వహిస్తున్న చండీ హోమం కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారిని అలాగే నగునూర్ లో దుర్గామాత ఆలయంలో అన్నపూర్ణ దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని చొప్పదండి నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వాళ్ళు అనుకున్న లక్ష్యాలు,కోరికలు నెరవేరాలని రేపు విజయదశమి సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరికీ, కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి కార్యంలో విజయం చేకూర్చాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు సహకార సంఘాల చైర్మన్లు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,కోల రమేష్,కాంగ్రెస్ నాయకులు పులి ఆంజనేయులు గౌడ్,వరాల నర్సింగం,ముత్యం శంకర్,జవ్వాజి హరీష్,అన్నమనేని నరసింహారావు,వంశీ గౌడ్, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ క్షమించమ్మ

**ఆడపడుచుల పండుగపైన చులకన**

**బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో బీజేపీ పాలకవర్గం విఫలం**

**బి ఆర్ ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్**




కరీంనగర్,అక్టోబర్ 19(వాయిస్ టుడే): బతుకమ్మ వేడుకల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి మహిళలను ఇబ్బందులకు గురిచేసిన బీజేపీ పాలకవర్గం తరుపున కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు కనీస ఏర్పాట్లు చేయకపోవడం మహిళలను, బతుకమ్మ తల్లిని అవమానించడమేనని విమర్శించారు. నగరంలోని తన డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కరీంనగర్‌లో బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించేవారని హరిశంకర్ గుర్తుచేశారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు మహిళలు ఉత్సాహంగా పాల్గొనేలా ప్రత్యేక వేదికలు,విద్యుద్దీపాలు, మైకులు,సౌండ్ వ్యవస్థలు ఏర్పాటు చేసేవారని తెలిపారు.ప్రస్తుత బీజేపీ పాలకవర్గం మాత్రం కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు, నిమజ్జన పాయింట్ల వద్ద సరైన లైటింగ్,మైకులు, సౌండ్ వ్యవస్థలు ఏర్పాటు చేయలేదని హరిశంకర్ విమర్శించారు.మేయర్, డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహించే ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసినట్లుగా మిగిలిన డివిజన్లలో ఎందుకు చేయలేదని హరిశంకర్ ప్రశ్నించారు.కొన్ని ప్రాంతాల్లో బతుకమ్మ పాయింట్ల వద్ద ఏర్పాట్లు లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు.కరీంనగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్,నగర మేయర్, డిప్యూటీ మేయర్,బీజేపీ కార్పొరేటర్లు ఈ వ్యవహారంపై సమాధానం చెప్పాలని హరిశంకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చల్ల హరిశంకర్,మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్,బోనాల శ్రీకాంత్, టిఆర్ఎస్ పార్టీ నగరం ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ నగర శాఖ అధ్యక్షులు మీర్ సౌకత్ అలీ,కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,బిఆర్ ఎస్ పార్టీ నాయకులుబండ శ్రీకాంత్,ఆరే రవిగౌడ్,చేతి చంద్రశేఖర్,మేరుగు శ్రీనివాస్,తొంటి రాజేందర్,నారదాసు వసంత రావు,సైఫ్, కిరణ్,విజ్ఞాన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## ఉద్యోగ భద్రత కల్పించాలి.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి!

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 19 (వాయిస్ టుడే): చీఎవీ ఉద్యోగులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, తమకు ఉద్యోగ భద్రత, వేతనాల పరంగా న్యాయం, ఇతర సేవా ప్రయోజనాలు కల్పించాలని కోరుతున్నారు. ఏళ్ల తరబడి ఆరోగ్య సేవలు అందిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, వేతనాల పెంపు, వార్షిక ఇంక్రిమెంట్లు, ప్రసూతి సెలవులు, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, ఇతర సేవా ప్రయోజనాలు ఉన్నాయి. తమ సేవలను గుర్తించి, ఉద్యోగుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రజారోగ్య సేవలకు వెన్నెముకగా నిలుస్తున్న చీఎవీ సిబ్బంది,గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో చీఎవీ ఉద్యోగుల పాత్ర కీలకమైనది. ప్రజలకు నిరంతర ఆరోగ్య సేవలు అందించే సిబ్బంది సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, చర్చల ద్వారా పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చీఎవీ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 13 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 19 (వాయిస్ టుడే): ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 13 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.



## ప్రజావాణి కి 35 దరఖాస్తుల రాక

**అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 19 (వాయిస్ టుడే): ప్రజావాణి కి 35 దరఖాస్తుల వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 35 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు.ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత మండపాల సందర్శన

**ప్రత్యేక పూజలు,అన్న ప్రసాద వితరణ నిర్వహించిన యాదగిరి సునీల్ రావు**

కరీంనగర్,అక్టోబర్ 19(వాయిస్ టుడే): దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డ గణేష్ యూత్ క్లబ్ మరియు సప్తగిరి కాలనీ ఆటో స్టాండ్ వద్ద శ్రీనగర్ కాలనీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గమాత మండపాలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నగర డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీదేవి - చంద్రమౌళి,శ్రీనగర్ కాలనీ యూత్,గణేష్ యూత్ క్లబ్ ప్రతినిధులు శ్రీరామ్,రూపేష్,ఐలేని రాజశేఖర్ రెడ్డి,భాస్కర్,సంటి అశోక్,శ్రీనగర్ కాలనీ యూత్ క్లబ్ సంతోష్ కుమార్,నాయకులు, మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు.